నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి 1
శనివారం 27 మే 2023

పాలిసెట్ ఫలితాలు విడుదల

- రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన జిల్లావాసులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

పాలిటెక్నిక్ ప్రవేశాల కోసం గత నెల మే 17న నిర్వహించిన పాలిసెట్ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదల అయ్యాయి. జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినట్టు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల శ్రీరామ్ తెలిపారు. జిల్లా నుంచి 5510 మంది పరీక్ష రాసినట్టు తెలిపారు. వారిలో ఎంపీసీ విభాగంలో మానేటి సంకీర్త్ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంక్ సాధించగా, ఆర్మూర్ ప్రాంతానికి చెందిన గటాడి సాయికృష్ణ రాష్ట్ర 8 ర్యాంక్, నిజామాబాద్ నగరం లోని సాయి ప్రియ నగర్ కు చెందిన చింతకింది అంజన్ కుమార్ రాష్ట్ర 55వ ర్యాంక్ సాధించారు. ఎంబైపిసి విభాగంలో సైతం వీరు రాష్ట్ర స్థాయిలో సంకీర్త్ 12, అంజన్‌కుమార్ కుమార్ 21, గటాడి సాయికృష్ణ 27వ ర్యాంక్ సాధించినట్టు తెలిపారు.

నేడు ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ

- వర్ని రానున్న సినీనటుడు నందమూరి కళ్యాణ్‌రామ్

నవతెలంగాణ-వర్ని

నట సౌర్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ వర్ని మండల కేంద్రంలో నేడు ఆవిష్కరించనున్నారు. స్పీకర్ పోచారంశ్రీనివాస్‌రెడ్డి,మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీలు నామా నాగేశ్వరరావు, బీబీపాటిల్, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, మండల వేంకటేశ్వర్‌రావు, ఎమ్మెల్యేను హాజరుకానున్నారు. వీరితో పాటు సినీ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ రానున్నారు. ఎన్‌టీఆర్ అభిమానులతో పాటు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు.



రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న విప్ గంపగోవర్ధన్

ప్రజల ఇక్కట్లు తొలగించడమే ధ్యేయం

- ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్‌తో సాధ్యం : విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-దోమకొండ

ప్రజల ఇక్కట్లు తొలగించి, వారి సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని విప్ గంపగోవర్ధన్ అన్నారు. మండలంలోని నర్సన్నపల్లి బైపాస్ నుంచి ముత్యంపేట్ గ్రామం మీదుగా దోమకొండ మండల కేంద్రం రోడ్డు విస్తరణకు రూ.25 కోట్లు మంజూరు కాగా.. పనులను విప్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ, నగర స్థాయి వరకు అన్ని వర్గాలకు చేరువయ్యే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సీఎం కెసిఆర్ హయాంలో రాష్ట్రంలోని మారుమూల గ్రామాల సైతం రోడ్లకు మహార్ధశ వచ్చినట్టు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో ప్రజల సంక్షేమానికి, వారి ఇక్కట్లు తొలగించేందుకు డబులు రోడ్డు బీ టీ నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నర్సన్నపల్లి గ్రామం నుండి ముత్యంపేట్ గ్రామం మీదుగా దోమకొండ వరకు ఇరవై ఐదు కోట్లతో డబులు బీటి రోడ్డును ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు దూరం ఆవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగా రావు, ఎంపీపీ శారదా, వీడీసీ చైర్మన్ నర్సయ్య, బియర్ ఎస్ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, నాయకులు శేఖర్, విండో చైర్మన్ తిరుపతి గౌడ్,సర్పంచ్ లు పాల్గొన్నారు.

వీవోఏల డిమాండ్‌లు పరిష్కరించాలి

- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-లింగంపేట్



వినతిపత్రం అందజేస్తున్న వీవోఏలు, సీఐటీయూ నాయకులు

జిల్లావ్యాప్తంగా ఇందిరా గాంధీ పథకంలో పనిచేస్తున్నటువంటి వివోఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో ఐకేపీ, సీఐటీయూ ఆధ్వర్యంలో ఐకెపి ఎపిఎం శ్రీనివాస్‌కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, వెంకట్‌గౌడ్ మాట్లాడారు. విఓఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 34 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విఓఎ లకు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

టీయూలో 'మళ్లీ లొల్లీ'

- రిజిస్ట్రార్‌గా యాదగిరికి ఈసీ పచ్చజెండా.. వీసీ రెడ్‌సిగ్నల్
- నూతన రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ కనకయ్యను నియమిస్తూ వీసీ ఉత్తర్వులు
- టీయూ వ్యవహారం కొలిక్కి వచ్చేదెప్పుడు..
- చేష్టలుడిగి చూస్తున్న ప్రభుత్వం, పాలకులు..?



తెలంగాణ యూనివర్సిటీ



రిజిస్ట్రార్‌గా నియమిస్తూ కనకయ్యకు ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఏర్పడిన నాటి నుండి ఎప్పుడూ లేనిది గత కొన్ని నెలలుగా ఈసీ వర్సెస్ వీసి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో కొనసాగుతోంది. టీయూలో ఇంత తతంగం జరుగుతున్నా అటు ప్రభుత్వం ఇటు పాలకులు పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఈసీ సమావేశం జరగగా.. రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ యాదగిరిని నియమిస్తూ తీర్మానించి పచ్చజెండ ఊపగా.. ఆ నియామకానికి వీసీ మళ్లీ రెడ్ సిగ్నల్ వేశారు.

అక్రమాలు, అవకత వకలకు పాల్పడిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీందర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గురువారం హైదరాబాద్ లోని రూసా, సెగ్రిటెరియట్‌లో నిర్వహించిన పాలకమండలి సమావేశంలో ఏకవాక్య తీర్మానం చేశారు. హైదరాబాద్‌లోని రూసా, కొత్త సచివాలయంలో యూనివర్సిటీ పాలకమండలి 59వ సమావేశానికి వైస్ ఛాన్సలర్ గైర్హాజరైయ్యారు. సమావేశానికి ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణ చైర్మన్ గా వ్యవహరించారు.

గత నెల 19, 26, ఈ నెల 5, 12వ తేదీల్లో తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సమావేశం నేపథ్యంలో బుధ వారం సాయంత్రం వీసీ రవీందర్, రిజిస్ట్రార్ యాదగిరికి బదులు మరో ముగ్గురి పేర్లను వాట్సాప్ ద్వారా సభ్యులకు ప్రతిపాదించడం విశేషం. ఇందులో చంద్రశేఖర్, రాంబాబు, గతంలో పాలకమండలి తొలగించిన కనకయ్య పేర్లు ఉన్నాయి. వీళ్లలో కనకయ్యను అవినీతి, అక్రమాల నేపథ్యంలో గతంలోనే ఈసీ తొలగించింది. కనకయ్యను సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నిర్ణయించారు. ఇక రాంబాబు కూడా కనకయ్య లాగే వీసీకి అత్యంత సన్నిహితుడు. ఇక చంద్రశేఖర్ విషయానికి వస్తే మాత్రం వీసీతో అయనకు పడిరాదు. పాలక మండలి నిర్వహించిన 55, 56, 57, 58 సమావేశాల్లో చేసిన తీర్మానాల విషయమై సమావేశంలో సమీక్షించారు.

60వ సమావేశాన్ని జూన్ 3న నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ యూనివర్సిటీ పాలక మండలి (ఈసీ) 59వ సమావేశం గురువారం నిర్వహించిన యూనివర్సిటీ వివాదానికి ముగింపు పలుక లేదు. ఒకపక్క యూనివర్సిటీ పాలకమండలి సమావేశం ముగిసి ఒక్క రోజు గడవక ముందే మరుసటి రోజే మళ్లీ కథా మొదటికి వచ్చింది.

పాలకమండలి చెసిన తీర్మానాలు బుట్ట దాఖలు చేస్తు రెండవసారి ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్యకు రిజిస్ట్రార్‌గా నియామక పత్రాన్ని వైస్ ఛాన్సలర్ స్వయాన అందజేశారు. ఏప్రిల్ 19 నుంచి ఇప్పటి వరకు నాలుగు సమావేశాలు జరిగిన ఒక్క సమస్య కూడా కొలిక్కి రాకపోవడం విశేషం. కానీ రిజిస్ట్రార్ నియామకం మాత్రం కొలిక్కి రావడం పెద్ద సమస్య గా మారిపోయింది. ఇదిలా ఉంటే వీసీ రవీందర్ ఈ సమావేశానికి ముందు వైస్ ఛాన్సలర్ రవిందర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ లుగా ముగ్గురి పేర్లను వాట్సాప్ ద్వారా ఈసి సభ్యులకు అందజేశారు. ఈ మూడు పేర్లలో ఏదో ఒక పేరును పాలకమండలి సమావేశంలో ఆమోదిస్తారని అందరు అనుకున్నారు. కానీ పాలకమండలి మాత్రం రిజిస్ట్రార్‌గా మళ్లీ యాదగిరి పేరునే ఆమోదిస్తు తీర్మానం చేసింది.

రిజిస్ట్రార్ కోసం ఎందుకంత గడబడ..

తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ నియామకం గత రెండు నెలలుగా నానుతునే ఉంది. ఇప్పటికే రిజిస్ట్రార్‌గా యాదగిరిని ఈసీ నియమించి నప్పటికి వీసీ రవీందర్ అడ్డుకట్ట వేస్తూ వస్తున్నారు. చివరికి రిజిస్ట్రార్ ఛాంబర్‌కు తాళం వేయించి యాదగిరి రిజిస్ట్రార్ కార్యాలయంలో కుర్చుండకుండా చేసిన విషయం విధితమే. దీంతో రిజిస్ట్రార్ నియామకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. పాలకమండలి సమావేశానికి వీసి పంపిన ముగ్గురు పేర్లను ఈసీ సభ్యులు పట్టించుకోకపోవడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది.

2021లో కనకయ్యను రిజిస్ట్రార్‌గా నియమించి ఈసీ అనుమతి పొందారు. ఆ తరువాత అనూహ్యంగా సర్వీస్ రికార్డులు, అవుట్ సోర్సింగ్ వ్యవహారం బయటికి రావడంతో కనకయ్యను తొలగించారు. ఆనాడు ఈసీ యాదగిరిని రిజిస్ట్రార్‌గా నియమించింది. నెల రోజుల వ్యవధిలోనే యాదగిరికి వీసీ పలు ఆరోపణలు బూచి చూపి సాగనంపారు. దీంతో యాదగిరి వెనక్కి తగ్గడంతో వీసీ రవీందర్ రిజిస్ట్రార్ శివశంకర్‌ను నియమించారు. ఇక అప్పటి నుంచి ఏప్రిల్ 19, 2023 వరకు 18 నెలల పాటు ఈసీ సమావేశం జరిగిన దాఖలాలు లేవు. శివశంకర్ 10 నెలల పాటు, విద్యా వర్ధిని 8 నెలల పాటు పని చేశారు. వీరి నియామకానికి పాలకమండలి అనుమతి అసలుకే లేదు. వీరి హయాంలో చేసిన జమ, ఖర్చులు, లెక్కలు, అభివద్ధి, నియామకాలకు ఈసీ ఆమోదం నేటి వరకు పొందలేదు. 2021లో రెండు నెలల పాటు కనకయ్య రిజిస్ట్రార్‌గా పని చేశారు. అప్పట్లో అవుట్ సోర్సింగ్‌లో వీసీ దొడ్డి దారిలో 113 మందిని నియమించారనే అపవాదును మూటా కుట్టుకున్నారు. 113 మంది అవుట్‌సోర్సింగ్ నియామకం పొందిన వారందరికీ ఈసీ ఆమోదం లేదని రిజిస్ట్రార్ కనకయ్య వేతనాలు ఇవ్వలేదు. సర్వీస్ రికార్డుల వివాదం ఉంది. వీటిని సాకుగా చూపి ఈసీ కనకయ్యను తొలగించి యాదగిరిని నియమించారు. యాదగిరి కొన్ని నెలలకే పరిమితమై ఇలా వచ్చి వెళ్లిపోయారు. మళ్లీ శివశంకర్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. అక్కడి నుంచే అసలు తంతు మొదలైందనే విమర్శలు యూనివర్సిటీ లో వినిపిస్తున్నాయి. డిసెంబర్‌లో ఈసీ కనకయ్యను తొలగించి యాదగిరిని నియమిస్తే, వీసీ యాదగిరిని తొలగించి శివశంకర్ ను నియమించారు. 2021 నవంబర్, డిసెంబర్ లలో జరిగిన -వ్యవహారమే 2023 ఏప్రిల్, మే లో జరుగుతుంది. ఇప్పుడు కూడా ఈసీ మళ్లీ యాదగిరిని నియమిస్తే, విసి ఉస్మానియా యూనివర్సిటీ కి చెందిన నిర్మల దేవి ని నియమించారు. ఇవన్ని ఆఘమేఘాల మీద చకచకా జరిగిపోయాయి. ఆమె నియామకం చెల్లదని ఈసీ సమావేశం నిర్వహించి తొలగించడంతో ఆమె తిరిగి వెళ్లిపోయారు.

ఇకనైనా ఫుల్ స్టాప్ పడేనా..?

తెలంగాణ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్యకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవిందర్ శుక్రవారం నియమించారు. ఈయన నియామకంతో రిజిస్ట్రార్ వివాదం ముగిస్తుందా?లేక మళ్ళీ వివాదం మొదటికి వస్తుందా అనే చర్చ యూనివర్సిటీ లో వినిపిస్తున్నాయి. తాజాగా రిజిస్ట్రార్‌గా కనకయ్యను వీసీ నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

మానసిక స్థితి సరిగా లేని మహిళపై లైంగికదాడి

- మత్తుపానీయాలు ఇచ్చి దారుణం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మానసిక స్థితి సరిగా లేని మహిళకు మత్తు పానీయాలు ఇచ్చి లైంగికదాడి చేసిన ఘటన ఎల్లారెడ్డి మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ(26) మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటుంది. ఇంటి పక్కనే ఉన్న యువకుడు గత నెల 26వ తేదీనా కూల్‌డ్రింక్‌లో మత్తుకలిపి తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడు. 27వ తేదీ రోజు ఆమె తల్లితో కలిసి బంధువుల ఇంటికి వెళ్లారు. కడుపులో నొప్పి వస్తుందని బాధపడుతుండటంతో బాన్సువాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చూపించగా.. లైంగికదాడి ఘటన విషయం తెలిసింది. ఇంటి పక్కన ఉన్న వ్యక్తి మత్తు పానీయాలు బాగా లైంగికదాడికి పాల్పడినట్టు తెలిసింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ గణేశ్ తెలిపారు.

వ్యవసాయ క్షేత్రం నుంచి ట్రాన్స్‌ఫార్మర్ చోరీ

- అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని రైతుల ఆవేదన

నవతెలంగాణ-తాడ్వాయి



చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

వ్యవసాయ బావుల వద్ద ట్రాన్స్ ఫార్మర్ చోరీలు ఈ మధ్య పెరుగుతున్నాయి. రాత్రి వేళల్లో దుండగులు బీభత్సం సృష్టిస్తున్నారు. రైతు ఎంతో కష్టపడి ఒక ట్రాన్స్ ఫార్మర్ వేసుకోవడానికి వేలల్లో డీడీలు తీసి చలానాలు కట్టి పర్మిషన్ లు తెచ్చుకుని,ట్రాన్స్ ఫార్మర్ వేయించుకుని తనకున్న వ్యవసాయ భూమిని సాగు చేస్తూ పంట పండించుకుంటూ జీవనం సాగిస్తున్న రైతుకు ఎప్పుడూ పాట్లే ఎదురవుతున్నాయి. ఇటీవలే వడగండ్ల వర్షాల వల్ల వేసిన పంటలను చేతికి వచ్చే సమయానికి పూర్తి స్థాయిలో నష్టపోయారని రైతు కన్నీరు మున్నీరవుతుంటే, ఇపుడు ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలు అదికమవుతున్నాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామానికి చెందిన కళ్ళ రాజిరెడ్డి, బద్దం బాల్ రెడ్డిలకు సంబంధించిన వ్యవసాయ బావి వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగించారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్ ఫార్మర్ చోరికి గురైన ఘటన వెలుగుజూసంది. ఈ విషయమై సంబంధిత విద్యుత్ శాఖ అదికారి ఏఈకి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా నేను అందుబాటులో లేను లైన్ ఇన్స్ పెక్టర్ ను తీసుకెళ్లమని చెప్పినట్టు రైతులు తెలిపారు. లైన్ ఇన్స్‌పెక్టర్‌కు ఫోన్ చేస్తే లైన్ మెన్ కు ఫోన్ చెయ్యి అని, లైన్ మెన్‌కు చేస్తే తనకు పై అధికారుల నుంచి సమాచారం రాలేదు కాబట్టి తాను రాలేనని చెప్పినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేద్దామంటే ట్రాన్స్ కో అధికారులు లేనిదే ఫిర్యాదు తీసుకోమని వారు అన్నారని తెలిపారు. దీంతో వారు ఎటుపోవాలో ఏం అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొందని వాపోయారు. ట్రాన్స్ ఫార్మర్ అంచనా విలువ సుమారు 1 లక్ష 50 వెయ్యిల రూపాయలు ఉంటుందని చెప్పారు. ఈ విషయమై సంబంధిత ఉన్నత శాఖా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

గొర్రెల స్కీంతో లబ్దిపొందాలి

- ఇలా తీసుకొని అలా అమ్మితే నష్టమే
- రెండో విడుత గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సులో ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-పిట్లం



ఎమ్మెల్యే షిండేకు గొర్రెపిల్ల, గొంగడి అందజేస్తున్న గొల్లకుర్మలు

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న గొర్రెల పంపిణీతో గొల్లకుర్మలు ఆర్థికంగా లబ్దిపొందాలని ఎమ్మెల్యే హన్మంత్‌షిండే సూచించారు. గొర్రెలను ఇలా తీసుకొని అలా అమ్మితే లాభం లేదని, వాటిని కొన్ని రోజులు పెంచి సంతానోత్పత్తి వృద్ధి చెందిన తర్వాత అమ్ముకుంటే లాభాలు వస్తాయని తెలిపారు. పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంపై శుక్రవారం మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని 2017లో ప్రారంభించి నియోజకవర్గంలో మొదటి విడతకు గాను 2179 యూనిట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఒక యూనిట్ కాస్ట్ లక్ష 25 వేల రూపాయలు కాగా ప్రస్తుతం రెండవ విడతకు గాను లక్ష 75 వేలకు చెరువ అయిందన్నారు. లబ్దిదారుల వాటకు గాను 25 శాతానికి 43 వేల రూపాయలు నిర్ధారించినట్టు తెలిపారు.

రెండవ విడుతకు గాను నియోజక వర్గానికి 2179 యూనిట్లు మంజూరైనాయని అన్నారు. 9 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గతంలో వేరే ప్రభుత్వాలు ప్రవేశ పెట్టలేదని, తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. సంక్షేమ పథకాలతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరీక్షల కార్యక్రమానికి కెసిఆర్ శ్రీకారం చుట్టారన్నారు. ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో నియోజకవర్గం ఎంపికైందని సూచించారు. క్యాన్సర్ , షుగర్ లాంటి వ్యాధులకు ప్రభుత్వమే స్వయానా మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ, జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ లచ్చిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శపథంరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి సింహరావ్, బిచ్కుంద, మద్నూర్ సహాయ సంచాలకులు భాస్కరన్, వెంకటేశ్వర్‌రెడ్డి, డోంగ్లి పశు వైద్యాధికారి వినీత్ కుమార్, గాలి పూర్ పశువైద్యాధికారి యూనుస్ స్థానిక పశువైద్యాధికారి సంతోష్ నాయకులు విజయ్, శ్రీనివాస్‌రెడ్డి, బాబు మేస్త్రి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ ఫారం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-రుద్రూర్



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు, నాయకులు

రుద్రూర్‌లోని అగ్రికల్చర్ ఫారం లో పనిచేసే కాంట్రాక్టు డైలీ వైస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రుద్రూర్‌లోని ప్రొఫెసర్ జయ శంకర్ అగ్రికల్చర్ రీసర్చ్ సెంటర్‌లో కార్మికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలని సెంటర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అగ్రికల్చర్ కాంట్రాక్టు డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్ రుద్రూర్ ఫారంలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ డైలీ వైస్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని వారి సమస్యలను పరిష్కారం చేయటంలో వివక్షత ప్రదర్శిస్తున్నారని అన్నారు. అధికారులు చెప్పిన పనులను చేస్తూ అగ్రికల్చర్ ప్లాంట్ అభివృద్ధిలో కార్మికులు తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటం లేదని మండిపడ్డారు. 'ఫామ్ లో పనిచేసే కార్మికులకు చదువు వచ్చినవారే రావాలని అనటం చదువు లేని వారి పట్ల అధికారులు దూషించే పద్ధతిలో మాట్లా డటం వలన కార్మికుల మనసులకు గాయాలవుతున్నాయి. ఇంతకాలం లేని చదువు ఇప్పుడు ఎలా వస్తుందో గమనిం చాలని కోరుతున్నాం. అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉన్న సందర్భంలో 8 గంటలు నిర్విరామంగా పనిచేస్తే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉన్నది. ఒక ఐదు నిమిషాలు విశ్రాంతి తీసుకున్న వారిపట్ల దురుసుగా మాట్లాడుతున్నారు. యంత్రాల లెక్క పని చేయాలంటే కార్మికుల వలన ఎలా సాధ్యమవుతుంది?

అదేవిధంగా ఆఫీస్‌లో కానీ కెవికె కేంద్రంలో కానీ, ఫుడ్ టెక్నాలజీ కాలేజీలో కానీ ఔట్సోర్సింగ్ సిబ్బందిని బయటి వ్యక్తులను నియమిస్తున్నారు. దీని మూలంగా దశాబ్దాలుగా ఫామ్‌పై ఆధారపడి పని చేస్తున్నా వీరికి అవకాశం కల్పించకుండా బయట నుండి వ్యక్తులను తీసుకురావడం మూలంగా వారు నష్టపోయే ప్రమాదం ఉందని, కావున అర్హులైన కార్మికులనే ఆఫీస్ పనుల నిమిత్తం తీసుకోవాలని కోరుతున్నాం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 900 రూపాయల చొప్పున చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షులు బాలమణి, అనసూయ సహాయ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లి లలితకు నివాళి



నివాళి అర్పిస్తున్న కాలనీవాసులు, నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

బెల్లీ లలితక్క 24 వర్ధంతి సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గం ఐదవ వార్డు గండిమాసానీపేట్ గ్రామంలో అంబేద్కర్ కాలనీలో బీఎస్పీ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు అట్కారి బబ్లు ఆధ్వర్యంలో కాలనీ మహిళలతో కలిసి బెల్లి లలితక్క వర్ధంతి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లి లలితక్క ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు ఆంధ్ర గవర్నమెంటుతో తన ఆటపాటలతో సాహిత్యంతో ప్రజలను చైతన్యం పరుస్తూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చివరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాల్ని అంకితం ఇచ్చిందని తెలిపారు. ఇలాంటి గొప్ప ఉద్యమకారురాలు బతికుంటే ఎప్పటికైనా ప్రమాదమే అని చెప్పి రాజ్యాధికారానికి దూరమైతమని కుట్ర పన్నిన కొందరు రాజకీయ నాయకులు అగంతకులతో చేతులు కలిపి లలితక్కను చంపి 17 ముక్కలుగా కోసి పాడు పడిన బావిలో వేశారని తెలిపారు. అనంతరం బెల్లి లలితక్క చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తి వెలిగించి నివాళులు అర్పించారు.

కంఠేశ్వర్ కోనేరులో ఈత కొట్టిన ఈవో

- విగ్రహాలకు అభిషేకం చేస్తున్న సమయంలో ఈతకొట్టడంతో సస్పెండ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



ఈతకొడుతున్న ఈవో

నిజామాబాద్ నగరంలో సుప్రసిద్ధ నీలకంఠేశ్వర ఆలయ కోనేరులో ఈవో వేణు ఈతకొట్టిన వీడియో వైరల్ అయింది. ఒక వైపు కోనేరులో స్వామి వారి విగ్రహ మూర్తులకు అభిషేకం చేస్తున్న సమయం లోనే ఆయన ఈత కొట్టడం వివాదాస్పందమయింది. దీంతో ఆయనను సస్పెండ్ చేస్తూ దేవాదాయశాఖ సహాయ కమిషనర్ సుప్రియ ఈవోకు శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో రథసప్తమి వేళ ఈ ఘటన జరగగా వీడియో ఆలస్యంగా వెలుగుజూసింది. విగ్రహమూర్తులకు అభిషేకం జరుగుతుండగా ఈత కొట్టడంపై పూర్తి స్థాయి వివరణ ఇవ్వాలని ఈవోను ఆదేశించారు.

కుల సంఘం సభ్యులకు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణములోని వడ్డెర కాలనిలో గల వడ్డెర సంఘంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పెద్ద మనుషులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాందేష్ శ్రీనివాస్ శాలువా పూల మాలలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖాందేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి సభ్యులు కృషి చేయాలని, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి సహకారవంతో వడ్డెర సంఘం అభివృద్ధికి, నిధుల మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో నాయకులు ఖాందేష్ సత్యం, నియిజకవర్గ జాగతి కన్వీనర్ మక్కల సాయినాథ్, నరేశ్, సుధాకర్, గోపి వడ్డెర సంఘం పెద్దలు మాగిని ఎల్లయ్య, మక్కల ఎల్లయ్య, మక్కల సాయిలు, దండుగుల వెంకటి, రాపెన్ నగేష్, మక్కల శ్రీనివాస్, బండారి పోశెట్టి, బండారి రమేష్, మంజల బుచ్చన్న, తోటన్న, సభ్యులు పాల్గొన్నారు.

బాలుడి అదృశ్యం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రానికి చెందిన మిర్యాల అనుత్ పాల్(14) అనే బాలుడు కనబడడం లేదని కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుండి బాలుడు కనబడడం లేదని ఆయన తెలిపారు. బాలుడికి మూగ, చెవుడు ఉందని ఆయన వివరించారు. ఆచూకీ తెలిసినవారు బాలుడు తండ్రి ఏసు ఫోన్ నెంబర్ 6281835751, 9490746104, కమ్మర్ పల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 87126598868 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

నాణ్యతాలోపం లేకుండా పనులను వేగవంతం చేయాలి



పనులు పరిశీలిస్తున్న ఈఈ

నవతెలంగాణ-సిరికొండ

ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి గ్రామాలు, తాండాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుందని, పనులలో నాణ్యత లోపం లేకుండా వేగంగా పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ బావయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. అదేవిధంగా గోప్య నాయక్ తాండ నుండి సర్పంచ్ తాండకు వెళ్లే బ్రిడ్జిలను పరిశీలించారు. నాణ్యత లోపం లేకుండా నిర్మించాలని, లేకుంటే నిధులను నిలిపి వేయిస్తామని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాలవత్ మాన్సింగ్ నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోడెండ్ల రమేష్, ఉపసర్పంచ్ సుమన్, ఎంపీటీసీ లింగం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ పాల్గొన్నారు.

పలకరింపులు.. ప్రచారాలు

ప్రయివేటు పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునేందకు యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను పలకరిస్తూ ప్రచారాలు ప్రారంభించారు. తమ పాఠశాలలో గత సంవత్సరం చదివిన విద్యార్థుల తల్లిదండ్రులకు తమ సిబ్బందితో ఫోన్లు చేయిస్తున్నారు. ముందుగా వారి బాగోగులను తెలుసుకుంటున్నారు. అనంతరం విద్యార్థుల చదువుగురించి ఆరా తీసుస్తున్నారు. వారితోపాటు తెలిసినవారి పిల్లలను కూడా తమ పాఠశాలకు పంపించాలని ప్రచారం చేస్తున్నారు.

- ప్రయివేటు విద్యాసంస్థల్లో అడ్మిషన్లకు పాట్లు
- పిల్లల తల్లిదండ్రులకు ఫోన్‌చేస్తున్న టీచర్‌లు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లాలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రైవేటు ఇన్స్టిట్యూషన్స్ వారి దగ్గర చదువుకునే విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా సంస్థల యాజమాన్యాలు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో ఫోన్ చేయిస్తున్నారు. ముందుగా బాగున్నారా సార్... మేడం... అనే పలకరింపుతో ప్రారంభిస్తున్నారు. వారి బాగోగులు, విద్యార్థుల గురించి తెలుసుకుంటున్నారు. విద్యార్థులు ఏమైనా చదువుతున్నారా... అని విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ... కనీసం సెలవులలో నైనా చదవడం, రాయడం, బేసిక్ అక్షరాలు, గణితం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టులు మర్చిపోకుండా ఉండేందుకు, ఇంటి వద్ద ఏమైనా ప్రాక్టీస్ చేయిస్తున్నారా... వారిని పర్యవేక్షిస్తున్నారా అంటు పలకరింపులు కొనసాగుతున్నాయి. వారిని కాస్త శ్రద్ధగా చూసుకోండి అంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది మాటకలుపు తున్నారు. ఇలా వారి విద్యాసంస్థల ప్రచారాన్ని కొసాగిస్తున్నారు. దానికి తోడు విద్యార్థులు తమ విద్యాసంస్థలో ఏ విధంగా చదువు నేర్చుకున్నారు..., వారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎటువంటి మార్పు జరిగింది, అనే అంశాలను మాట్లాడుతున్నారు. మీరు ఒక వ్యాపారవేత్త.. సామాజికంగా గుర్తింపు పొందిన రాజకీయ నాయకులు, సమాజంలో మీకంటూ ఓ ప్రత్యేకత ఉంది అని, దానికి తోడు మీ బాబు, పాపతో పాటు మీకు తెలిసిన వారి (విద్యార్థులను) పిల్లలను మా విద్యాసంస్థలలో చేర్పించడానికి పంపించండి అంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు. విద్యా సంస్థకు ప్రచార సాధకులుగా వారినే వాడుకుంటున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి అడ్మిషన్‌లే ధ్యేయంగా విద్యా సంస్థలోని ఉపాధ్యాయులు, విద్యా సంస్థ సిబ్బంది పనిచేస్తున్నారు.

వడ్లు కొనుగోలు చేస్తాం

సర్పంచ్ సక్కారం అశోక్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో చౌట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. యాసంగి వడ్ల కొనుగోలు విషయంలో జరుగుతున్న జాప్యం విషయంలో రైతులతో చర్చించారు. ఎక్కువ మొత్తంలో హమాలి(కూలీలు) లను తీసుకువచ్చి తొందరగా వడ్లు కొనుగోలు జరుపుతామని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. కార్యక్రమంలో రైతు నాయకులు బి.మహేష్, నెల్ల రమేష్, నారాయణ, బాశెట్టి గంగాధర్, శంకర్, నారాయణ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పాలీసెట్ ఫలితాలలో ఆర్మూర్ విద్యార్థికి ఎనిమిదవ ర్యాంకు



నవతెలంగాణ-ఆర్మూర్

తెలంగాణలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలీసెట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన విద్యార్థి గటడి సాయికష్ణ 8వ ర్యాంక్ సాధించాడు. ఎంపీసీ విభాగంలో 8వ ర్యాంక్, బైపీసీ విభాగంలో 27వ ర్యాంక్ సాధించడంతో పలువురు అభినందించారు. పట్టణంలోని యోగేశ్వర కాలనీలో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయులైన గటడి అశోక్, విజయ దంపతుల కుమారుడైన గటడి సాయికష్ణ 10వ తరగతిలో 10 జీపీఏ సాధించాడు. ఇదే సమయంలో పాలీసెట్ పరీక్ష రాయగా రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కో కన్వీనర్ గట్టడి రాజేష్ అభినందనలు తెలిపారు.

ప్రకృతి వనం పర్యవేక్షణ

నవతెలంగాణ-ఆర్మూర్

మొక్కల సంరక్షణకు పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ అన్నారు. పట్టణంలో బహత్ పట్టణ ప్రకతి వనంలో హరిత శుక్రవారంలో భాగంగా మొక్కలు ఎండకుండా నీళ్ళ ప్రతిరోజు వేయించేటట్టుగా పర్యవేక్షణకు అధికారులతో వెళ్లడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



పరామర్శిస్తున్న సునీల్‌రెడ్డి

మండల కేంద్రానికి చెందిన లింగాగౌడ్‌ను అధినేత ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం లింగాగౌడ్‌కు గుండెనొప్పి రావడంతో స్టంట్ వేశారు. వారం రోజుల క్రితం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన ఆయనను ముత్యాల సునీల్ కుమార్ శుక్రవారం పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు పాలెపు నరసయ్య, సింగిరెడ్డి శేఖర్, సాయి కుమార్ గుప్తా, మారయ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి...

మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన గడ్డం రేవంత్ కుటుంబ సభ్యులను శుక్రవారం ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ పరామర్శించారు. ఇటీవల రేవంత్ స్నేహితులతో కలిసి అమీర్ నగర్ గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో ఉన్న బావిలోకి ఈత కొట్టడానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముత్యాల సునీల్ కుమార్ మతుడు తండ్రి ధర్మేందర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపి, ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట సునీల్ సేన సభ్యులు పాలెపు నరసయ్య, తదితరులు ఉన్నారు.

నేడు దూదిగాంలో యవతకు అవగాహన

నవతెలంగాణ-మెండోర

సిఎస్ఐ మెదక్ అధ్యక్షతన మండలంలోని దూదిగాం సిఎస్ఐ ప్రార్ధన మందిరంలో శనివారం యువతీ యువకులకు బైబిల్ గ్రంథంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దూదిగం సీఎస్ఐ చర్చి పాస్టర్ ఆర్.ఇమ్మానుయేల్ , యూత్ సెక్రెటరీ మైకేల్ తెలిపారు. ఈ సదస్సుకు మెదక్ అధ్యక్ష మండల వైస్ చైర్మన్ రెవ.టి.భాస్కర్ , గోదావరి డిసిసి చైర్మన్ సాముయేలు , గోదావరి డిసిసి యూత్ సెక్రెటరీ చరణ్, గోదావరి అధ్యక్ష మండలం సిఎస్ఐ పాస్టర్స్ అథితులు గా హాజరవుతారని స్థానిక ఇంచార్జ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైబిల్ క్విజ్, సంస్కృత కార్యక్రమాలు నిర్వహించి బైబిల్ పఠన గ్రంథంలోని పలు అంశాలపై ప్రత్యేక అవహగహ కల్పిస్తారని తెలిపారు. మండల పరిధిలోని క్రైస్తవ యువతీ, యువకులు పాల్గొనాలని కోరారు.

బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

నవతెలంగాణ-మెండోర

మండల కేంద్రంలో చేపడుతున్న బృహత్ పల్లె ప్రకతి వనంలో భాగంగా నాటిన వెయ్యి ఈత చెట్ల వనాన్ని కమ్యూనిటీ ప్లాంటేషన్‌ను ఎంపిడిఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో పెరుగుతున్న కలుపు మొక్కలను తొలగించి ఈత ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. మొక్కల సంరక్షణకు సంబంధించిన తగు జాగ్రత్తలను వివరించారు. ఆయన వెంట పంచాయతీ సిబ్బంది కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

టీయూఎన్‌టీఎస్‌ఎ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ (టీయూఎన్‌టీఎస్‌ఏ) ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.సాయాగౌడ్, ఉపాధ్యక్షులుగా జి విజయలక్ష్మి జనరల్ సెక్రెటరీగా బి. భాస్కర్, జాయింట్ సెక్రటరీగా బి. వినోద్ కుమార్, ట్రెజరర్‌గా ఎస్.జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉమారాణి, ఈసీ మెంబర్లుగా ఏ. మనోహర్ గౌడ్, శ్రీ వాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారిగా యూనివర్సిటీ ఫైనాన్స్ అధికారి ఖాదర్ మొయినుద్దీన్ వ్యవహరించారు. ఈ కమిటీ సభ్యుల కాలపరిమితి మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని అధ్యక్షులు బి సాయ గౌడ్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ కనకయ్య అభినందించారు.

ఉత్తర తెలంగాణ క్లాసులు వాయిదా

వ్యకాస జిల్లా కార్యదర్శి పెద్దివెంకట్రాములు

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న పెద్దివెంకట్రాములు

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉత్తర తెలంగాణ (ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) జిల్లాల క్లాసులు ఈనెల 27 నుండి 29 వరకు నిజామాబాద్‌లో నిర్వహించాల్సిన రాజకీయ శిక్షణ తరగతులు వాయిదా వేసినట్టు వ్యకాస జిల్లా కార్యదర్శి పెద్దివెంకట్రాములు తెలిపారు. శుక్రవారం నగరంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా మాట్లాడారు. ఈనెల 25న జరిగిన రాష్ట్ర సదస్సులో ఉపాధి హామీ రక్షణ కోసం ముఖ్యమైన కర్తవ్యాలను రాష్ట్ర కమిటీ ఇచ్చిందన్నారు.. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ జూన్ 5న చలో కలెక్టరేట్ కార్యక్రమం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ క్లాసులను తాత్కాలికంగా వాయిదా చేయవలసి వచ్చిందన్నారు. మరుసటి తేదీలను త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏషాల గంగాధర్, పెద్ది వెంకట్రాములు, జిల్లా ఉపాధ్యక్షులు పుసూర్ల లింగం పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందించిన సర్పంచ్



క్రీడాకారులను అభినందిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లాలో జరుగుతున్న కబడ్డీ పోటీలలో మండలంలోని సుర్బిర్యాల్ కబడ్డీ టీం జిల్లా చీఫ్ మినిస్టర్ కప్ 2022-23 విన్నర్స్ గా గెలుపొందింది ఈ సందర్భంగా శుక్రవారం టీం కెప్టెన్ అన్వేష్, బాబీ, అన్వేష్, నవీన్, బన్నీ, మహిపాల్, దినేష్, హరీష్, చంద్రమోహన్, ఉదయ్, కోచ్ గంగారెడ్డి, సీనియర్ కబడ్డీ ప్లేయర్స్ యోగేష్ కన్నా, వినయ్‌ను సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ అభినదించారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ పోటీల్లోనూ గెలుపొందాలని కోరారు.

మంత్రికి స్వాగతం పలికిన జెడ్పీ చైర్మన్



మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న జడ్పీచైర్మన్

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలో మీదుగా నందిపేట్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి వెళ్తున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మాక్లూర్ రోడ్డులో శుక్రవారం జెడ్పి చైర్మన్ దాదాన్నగరి విఠల్‌రావు స్వాగతం పలికి పూల బోకేను అందజేశారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు తిరుమల నారాగౌడ్, మండల కో ఆప్షన్ మెంబర్ కొక హైమ్మద్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు తాజొద్దిన్, పిర్ సింగ్, కరీం ఉన్నారు.

పాలీసెట్‌లో ఆదర్శపాఠశాల, కళాశాల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలవిద్యార్థులు పాలిసెట్లో ప్రభంజనం సష్టించారని ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులలో 30 మంది విద్యార్థులు పాలీసెట్ పరీక్షకు హాజరు కాగ, 19 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని అన్నారు.మంచి ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు, శుభాకాంక్షలు తెలియజేశారని ప్రిన్సిపాల్ రాజేష్ రెడ్డి తెలిపారు.

నిబంధనలు పాటించని పాఠశాలను సీజ్ చెయ్యాలి

విద్యార్థి సంఘాలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నారాయణ, అక్షర పాఠశాలను సీజ్ చెయ్యాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక, ఎబియస్‌బి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్‌కు శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, ఎబియస్‌బి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో నిబంధనలకు విరుద్ధంగా డొనేషన్లు వసూలు చేస్తు నారాయణ పాఠశాల ఈ టెక్నో, ఒలంపియాడ్, ఇ-కిడ్స్ , తోక పేర్లతో నడుపుతున్నారని అన్నారు. సెయింట్ థెరిస్సా పాఠశాలలో అనుమతి లేకుండా అక్షర పాఠశాల అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశా లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కంటి చూపు ఉంటేనే ప్రపంచాన్ని చూడొచ్చు

ఎంపిటిసి చింతల దాస్

నవతెలంగాణ-డిచ్‌పల్లి



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఎంపిటిసి చింతల దాస్, గ్రామ ప్రత్యేక అధికారి దీప్ చంద్, వైద్యురాలు వరలక్ష్మి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధర్పల్లి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి చింతల దాస్, ఇతరులు మాట్లాడుతూ కంటి చూపుతో ప్రపంచాన్ని చూడవచ్చని అన్నారు. ఈ కంటి వెలుగు శిబిరంలో 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష నిర్వహిస్తారని, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కంటి పరీక్ష కోసం ఉచిత శిబిరానికి రప్పించే విధంగా చుడాలని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో మైకుల ద్వారా ప్రచారం చేశామని వివరించారు. శస్త్ర చికిత్స అనంతరం అవసరం ఉన్న వారికి జిల్లా ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కంటి ఆపరేటర్ ఆర్ ప్రకాష్, డిఇఓ ఎం అనిల్,ఆసిఫ్, ఎఎస్ఎం లు అరుంధతి, భానుప్రియ, బిఆర్ఎస్ నాయకులు బిరిష్ శేట్టి, ప్రవీణ్ గౌడ్, చెక్ పవర్ ఎర్రోళ్ల సాయన్న క్రాంతి కుమార్, కరోబార్ నరేందర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భగీరథ నీరు.. లీకేజీల పాలు

15రోజులుగా అందని నీరు

నవతెలంగాణ-మోర్తాడ్



లీకేజీ అవుతున్న నీరు

మండల కేంద్రంలోని ప్రజలకు భగీరథ నీరు అందని దాక్షలా మిగిలిపోతుంది. ఇంటింటికి నల్ల అంటూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడంలేదని కేవలం రెండు మూడు బిందెలకే పరిమితం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్ సమీపంలోని మొండి వాగు వద్ద ఏర్పాటు చేస్తున్న వంతెన వద్ద పనుల సమీపంలో పైప్ లైన్ లీకేజీ ఏర్పడి నీరు 15రోజులుగా నీరు వృథాగా పోతోంది. మరమ్మత్తులు నోచుకోకపోవడంతో నీరు పూర్తిగా మొండి వాగు ద్వారా పెద్దవాగులో కలుస్తున్నాయి. మొండి వాగు వంతెన పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా గుంతలు తవ్వడంతో ఆ సమీపంలో ఉన్న పైప్లైన్ పగిలి నీరు వాగు పాలు అవుతున్నాయి. వంతెన సమీపంలో జాగ్రత్తగా పైప్ లైన్ దెబ్బతినకుండా వంతెన పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా భారీ వాహనాలతో గుంతలు వవ్వించడం ద్వారా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి గ్రామంలోని ప్రజలకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలోని ప్రజలకు వేసవిలో నీటి కొరత లేకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నీరు వచ్చేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. అసలే వేసవికాలం గొట్టపు బావులు లేని కుటుంబాలు నీటి కొరత ఏర్పడి ఇబ్బందులు పాలు కాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బిజెపి ఉపాధ్యక్షునికి పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బీజేపీ మండల ఉపాధ్యక్షుడు జైడి గంగారెడ్డిని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. జైడి గంగారెడ్డి ఇటీవల హార్ట్ ప్రాబ్లంతో చికిత్స పొంది ఇటీవల ఇంటికి వచ్చారు. సీనియర్ లాయర్ భూపతి రెడ్డి రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు జై డి గంగారెడ్డి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఎస్టి జిల్లా నాయకులు కిషన్ నాయక్, కాల్వ ఆనంద్, కాంతారావు, మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి రూ.200 తగ్గకుండా చేస్తాం

కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు

మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

రాష్ట్రంలో ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూలి రూ.200 తగ్గకుండా చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం హాథ్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలతో ఆయన చర్చించారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెచ్చిందని, అప్పుడు ఉపాధి కూలీలకు కనీస వేతనం 150 రూపాయలు వచ్చేదని, ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో 100 రూపాయలు సైతం రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఎర్రటి ఎండలో కూలి పని చేస్తున్న కూలీల సమస్యలు పట్టించుకోవడంలో మంత్రి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కూలీల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా మంత్రి ప్రశాంత్ రెడ్డి విఫలమై కేవలం కాంట్రాక్టర్లకే పరిమితమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు పూర్వవైభవం వచ్చేలా చేస్తామని అన్నారు. వైద్యం కోసం ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అందిస్తామని అన్నారు. ఉపాధి కూలీల శ్రమను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దోచుకొని లబ్ధి చేకూర్చుకుంటున్నాయని, ఆ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మురళి, రాజశేఖర్, నర్సయ్య, దేవేందర్, అజయ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ



నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని విండో పరిధిలో గల రైతులకు సొసైటీ కార్యాలయం ఆవరణలో పెద్ద జనుము, జీలుగ విత్తనాలను జెడ్పీటీసీ తీగల తిరుమలగౌడ్, విండో చైర్మన్ పన్యాల నాగరాజురెడ్డి, ఎంపీపీ కానుగంటి శారద రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. 150 పెద్ద జనుము బస్తాలు, 333 జీలుగ బస్తాలు పంపిణీ చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏవో పవన్ కుమార్, వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, బాల్ రెడ్డి, ఎంపీటీసీ కడారి రమేష్, డైరెక్టర్లు శంకర్‌రెడ్డి, రఘురాం, కిష్టారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజిరెడ్డి, నత్తి చెంద్రం, షమ్మీ పాల్గొన్నారు.

ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు



నవతెలంగాణ-మద్నూర్

ఉమ్మడి మద్నూర్ మండల సిర్పూర్ గ్రామ నివాసుడు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ శుక్రవారం మద్నూర్ మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ బీబీ పాటిల్‌ను కలిసిన వారిలో మద్నూర్ పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఈఈ రవీందర్ బాబు, బాన్సువాడ డివిజనల్ ఈఈ సమత, మద్నూర్ మండల ఇన్చార్జి ఏఈతోపాటు డోంగ్లి సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్‌పటేల్ తదితరులున్నారు.

చేపల పెంపకంతో అధిక ఆదాయం

- డీపీఎం రమేష్‌బాబు



మాట్లాడుతున్న డీపీఎం రమేష్‌బాబు

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామ సంఘాల ఆధ్వర్యంలో చేపలు పెంచితే అదనపు ఆదాయం వస్తుందని డీపీఎం రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని మెంగారం గ్రామం వద్ద ఉన్న డెమో ఫిష్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ మహిళా సంఘాలు డ్వాక్రా సంఘాలు అదనపు ఆదాయం కోసం చేపల పెంపకం ద్వారా దృష్టి సారించాలన్నారు. సంఘం అదనపు ఆదాయంతో పాటు మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని వివరించారు. ప్రతి గ్రామ సంఘం ముందుకురావాలని ఆయన సూచించారు. ఇప్పటికే జిల్లాలో మహిళా సంఘాలు చేపల పెంపకంపై దృష్టి సారిస్తున్నారని, ప్రతి సంఘం ముందుకు వచ్చినప్పుడు అదనపు ఆదాయం తప్పకుండా వస్తుందన్నారు. ఈయన వెంట ఏపీఎం శ్రీనివాస్, ఎస్పీఎం రాజేందర్, సీసీలు గంగరాజు, శ్రావణ్, మేహేర్, మన్సూర్ స్వప్న రాజేశ్వర్, గ్రామ సమైక్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సివిల్స్ టాపర్‌కు ఘన సన్మానం



సివిల్ టాపర్‌ను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌కు చెందిన కంఠం మహేష్ యూపీఎస్సీ పరీక్ష ఫలితాలలో జాతీయ స్థాయిలో 200 ర్యాంకు సాధించడంతో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో కంఠం మహేష్‌కు శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులతో సివిల్స్ టాపర్ కంఠం మహేష్ మాట్లాడుతూ యూపీఎస్సీ ఫలితాలలో దీర్ఘకాలిక ప్రణాళికతో చదువుకుని జాతీయ స్థాయిలో 200 ర్యాంకు సాధించాలని తెలిపారు. ఈ ఫలితాల వెనుక కృషి, పట్టుదల తన కుటుంబ సభ్యుల పూర్తి సహకారం ఉందని, దాంతో ఐదుసార్లు విఫలమైన ఆరోసారి విజయం సాధించానని ఆయన అన్నారు. తనకు చిన్నప్పటి నుంచి కలెక్టర్ కావాలనే కోరిక ఉందని ఆ కోరికతోనే ఆరుసార్లు ప్రయత్నించి విజయం సాధించినట్లు తెలిపారు. ఎవరైనా విద్యార్థులు సివిల్స్‌కు సన్నధమవుతుంటే వారికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ గవర్నర్ లక్ష్మీ, ముఖ్య ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, ప్రతాప్‌గుప్తా, నరసింహారెడ్డి, శశిభూషణ్, రమేష్, మొహినోద్దీన్, సూర్యనారాయణ, సమద్, రవి ఉన్నారు.

మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారునికి ఎమ్మెల్యే దంపతుల సన్మానం



క్రీడాకారుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-బోధన్

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రానికి చెందిన సద్దాంహుస్సేన్ మాస్కోలో జరిగిన అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్‌లో కాంస్యం విభాగంలో రెండు పతకాలు సాధించడంతో శుక్రవారం హైదరాబాద్‌లో బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమేర్, ఆయేషా ఫాతిమా దంపతులు క్రీడాకారుడు సద్దాం హుస్సేన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు మాట్లాడుతూ తనకు ఆయేషా ఫాతిమా ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ క్రీడా పోటీలకు స్పాన్సర్ చేయడంతో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని రెండు కాంస్య పతకాలు సాధించానని వారి మేలు ఎన్నటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ వీఆర్ దేశాయి, నాయకులు నక్క లింగారెడ్డి ఉన్నారు.

పాలిసెట్‌లో మెరిసిన మోడల్ విద్యార్థులు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాలిసెట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించింది.

మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రవేశాల దరఖాస్తులకు గడువు పెంపు..

మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను మే 30 వరకు గడువు పొడగించినట్టు వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ తెలిపారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- సీడ్ టాస్క్‌ఫోర్స్ టీమ్
- పలు మండలాల్లో ఫర్టిలైజర్స్ దుకాణాల తనిఖీ
- రికార్డులు పరిశీలన



సదాశివనగర్ : రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ అపర్ణ, అధికారులు



భిక్కనూర్ : రికార్డులు పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారి రత్న

నవతెలంగాణ-విలేకరుల బృందం

నసురుల్లాబాద్ : ఫర్టిలైజర్స్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సీడ్ టాస్క్ ఫోర్స్ టీమ్, వ్యవసాయ శాఖ అధికారిణి కమల అన్నారు. శుక్రవారం బీర్కూర్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్స్ దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులతో కలిసి తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయంతో రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుకాణాల్లో ఎరువులు, విత్తనాల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విత్తనాలు, ఎరువులను విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని సూచించారు. మండల రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీడ్ టాస్క్ ఫోర్స్ టీమ్ నూతన్‌కుమార్, అమర్ ప్రసాద్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా టాస్క్‌ఫోర్స్, ఏడీఏ అపర్ణ బృందం హెచ్చరించారు. డీలర్స్ ఎవరూ కూడా కల్తీ విత్తనాలు అమ్మకూడదని అన్నారు. మండల కేంద్రంలో విత్తనాల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో గల పల్లవి ఏజెన్సీ, శ్రీరామ రైతు రాజ్యం, ఇతర దుకాణాలను తనిఖీ చేశారు. షాప్‌లలో గల విత్తనాలకు సంబంధించిన లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్స్, బిల్‌బుక్స్, బిల్లుల విత్తనాల స్టాకులను పరిశీలించారు. రైతులకు అమ్మిన వెంటనే బిల్లులు ఇవ్వాలని సూచించారు. స్టాక్ ఎంట్రీ ధరల పట్టిక అన్ని సరైన రీతిలో మెయింటెన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏవో ప్రజాపతి, ఏఈఓ శ్రీనివాస్, పోలీస్ అధికారి సత్యం పాల్గొన్నారు.

భిక్కనూర్ : నకిలీ మందులు, విత్తనాలు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని టాస్క్‌ఫోర్స్ తనిఖీ అధికారి రత్న తెలిపారు. మండల కేంద్రంలోని సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడువు ముగిసిన విత్తనాలు, పెస్టిసైడ్స్‌ను పరిశీలించారు. పెస్టిసైడ్స్ వివరాలు, రికార్డులను నమోదు చేయాలని, నకిలీ విత్తనాలు, మందులను విక్రయిస్తే దుకాణాలను సీజ్‌చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొన్ని దుకాణాలలో రికార్డులు సరిగ్గా లేని కారణంగా విక్రయ దారులను హెచ్చరించారు. తనిఖీలలో లింగంపేట్ ఏవో అనిల్ కుమార్, భిక్కనూర్ ఏవో రాధా, ఏఈఓలు తదితరులున్నారు.

ఉద్యోగ భద్రత సాధించేవరకూ పోరాటం

- ఎడపల్లి ఐకేపీ వీవోఏల డిమాండ్

నవతెలంగాణ-ఎడపల్లి/జుక్కల్

ఉద్యోగ భద్రత సాధించేవరకూ తమ పోరాటం ఆగదని ఎడపల్లి ఐకేపీ వీవోఏలు స్పష్టం చేశారు. శుక్రవారం వీవోఏల నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీవోఏల యూనియన్ ఎడపల్లి మండలాధ్యక్షులు సుదర్శన్‌తో పాటు ఓబీలు శోభ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో వీవోఏలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుని చాలీచాలని జీతాలు ఇస్తూ కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. గ్రామాలలో మహిళా సంఘాల బలోపేతానికి వీవోఏల పాత్ర కీలకమని, అందువల్లనే రాష్ట్రస్థాయిలో మహిళా సంఘాలకు మంచి పేరు వస్తుందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలలో ఆయా గ్రామాల వీవోఏలు సైతం పాల్గొన్నప్పటికీ తమ సేవలను గుర్తించకపోవడం శోచనీయమన్నారు. తమకు నెలకు రూ.18 వేల గౌరవ వేతనాన్ని ప్రభుత్వం అమలు చేయాలని, జీవో నెంబర్ 51ని సవరిస్తూ ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, శ్రీనిధి నుంచి పది లక్షల రూపాయల బీమా సౌకర్యం అమలు చేయాలని, సెర్ప్ ద్వారా తమ బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోచయ్య, యూసుఫ్, కుమ్మరి పుష్ప, మంజుల, జంగం సంధ్య, మహేశ్వరి, లత, నసీరా బేగం ఆయా గ్రామాల వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్ : వీవోఏల సమ్మెకు సీఐటీయూ మద్దతు

వీవోఏల సమ్మెకు సీఐటీయూ మద్దతు..

జుక్కల్ : వీవోఏల సమ్మెకు సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేష్ గొండ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ గొండ మాట్లాడుతూ.. సమ్మెలో ఉన్న వీవోఏలకు ప్రభుత్వం చర్చలకు పిలవకుండా నియంత పాలనకు పరాకాష్టగా మారిందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రూ.10లక్షల సాధారణ బీమా కల్పించాలని కోరితే పరిష్కరించాల్సింది పోయి సోయి లేకుండా ఉండటం వలన సమ్మెకు పోవాల్సి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం యువతరం పోరాడాలి

- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి బి.భాస్కర్

నవతెలంగాణ-బోధన్

ఉద్యోగ ఉపాధి అవకాశాలకై యువతరం పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని పీఆర్‌టీ భవన్‌లో నిర్వహించిన ప్రగతిశీల యువజన సంఘం 7వ జిల్లా మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతరం ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ భర్తీ చేయలేదని విమర్శించారు. యువతను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు మాట్లాడుతూ నేటి యువత విద్వేష, విభజన రాజకీయలకు దూరంగా ఉండాలని సూచించారు. పాలకపార్టీలు యువతరాన్ని కులం పేరుతో, మతం, ప్రాంతం పేరుతో విద్వేషాలు పెంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ఉద్యమాలకు యువత అండగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా కార్యవర్గం ఎన్నిక..

ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా కార్యవర్గాన్ని మహాసభల అనంతరం నాయకులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ప్రేమ్‌సింగ్, సంతోష్ ప్రధాన కార్యదర్శిగా కిషన్, సహాయ కార్యదర్శులుగా వినోద్ కుమార్, నవీన్, కోశాధికారిగా జగదీష్, సభ్యులుగా సత్యనారాయణ, సురేష్, కృష్ణం రాజు, మేకల రాజశేఖర్‌తో పాటు ముగ్గురు కోఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వరదయ్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి కుమార్, వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు పోశెట్టి, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ పాల్గొన్నారు.

గొల్ల, కురుమ అభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- రెండో విడత

గొర్రెల పంపిణీపై పలుచోట్ల అవగాహన

నవతెలంగాణ-నసురుల్లాబాద్/జుక్కల్

గొల్ల, కురుమల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత నిస్తుందని డివిజన్ పశువైద్యాధికారి రోహిత్ రెడ్డి తెలిపారు. గొల్ల, కురుమలకు ప్రభుత్వం నుంచి పంపిణీ చేస్తున్న రెండవ విడత గొర్రెల పంపిణీ విధి విధానాలపై బీర్కూర్ మండల కేంద్రంలో శుక్రవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. రెండో విడత గొర్రెల పంపిణీకి అర్హులైన లబ్దిదారులు ప్రతి ఒక్కరూ డీడీలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాలలో గొర్రెల పంపిణీ ఉంటుందని, దానికి లబ్దిదారులు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం లబ్దిదారుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.మారుతి, డాక్టర్ జైపాల్‌సింగ్, గొర్రెల పెంపకం మండలాధ్యక్షుడు పీరుగొండ, గ్రామాల అధ్యక్షులు అశోక్, శ్రీనివాస్, పీరుగొండ, రవి భాస్కర్, శివకుమార్, సిబ్బంది కే తుకారాం, మహబూబ్, మున్వర్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : పశువైద్యశాఖ ఆధ్వర్యంలో రెండవ విడత గొర్రెల పంపిణీపై దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించినట్టు వెటర్నరీ వైద్యుడు పండరి నాథ్ తెలిపారు. ముఖ్యఅథితిగా బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, రాజు పటేల్ పాల్గొన్నారు.



నసురుల్లాబాద్ : మాట్లాడుతున్న పశువైద్యాధికారి



జుక్కల్‌లో..

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

- పీసీసీ డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి



మాట్లాడుతున్న కూనిపూర్ రాజారెడ్డి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కునిపూర్ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండల, గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చందర్ శ్రీనివాస్‌గౌడ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్‌సింగ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందు పటేల్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ అరిగే సాయిలు, మైలారం భాస్కర్‌రెడ్డి, శివ ప్రసాద్, తూము సాయగౌడ్, వెంకన్న, గజ్జెల సాయిలు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొయిడి లక్ష్మణ్, సంజీవ్‌రెడ్డి, తులసిరామ్, భూంరెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-లింగంపేట్/గాంధారి/ఎల్లారెడ్డి

మండలంలోని బోనాల్ గ్రామంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మకు శుక్రవారం బోనాలు తీశారు. గ్రామంలోని ముదిరాజ్ కులస్తులు ప్రతి ఏటా మే చివరి వారంలో బోనాల తీస్తుండేవారు. అందులో భాగంగా ముదిరాజ్ కులస్తులు ఇంటింటికి బోనాలను అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.



లింగంపేట్ : బోనాల ఊరేగింపు

సీతాయిపల్లి, నెరల్ గ్రామాల్లో..

గాంధారి : మండలంలోని సీతాయిపల్లి గ్రామంలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని పెద్దమ్మ గ్రామ దేవతకు గ్రామస్తులు శుక్రవారం బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి బోనాలు తీసి ఆలయం వద్ద సమర్పించారు. అలాగే మండలంలోని నేరల్ గ్రామంలో గ్రామస్తులు ప్రతిసంవత్సరం మాదిరిగానే గ్రామంలోని గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు.

అల్మాజిపూర్‌లో..

ఎల్లారెడ్డి : మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇండ్ల నుంచి అందంగా అలంకరించిన బోనాలు ఎత్తుకొని గ్రామ శివారులోని రేణుకా మాత ఆలయం వరకు డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.



గాంధారి మండలంలో..

పాలిసెట్‌లో ధర్మారం గురుకుల విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పాలిసెట్ ఫలితాలలో డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి) సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సష్టించారని, పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపల్ బి. సంగీత తెలిపారు. పాఠశాల నుండి ఇరవై వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థినుల వివరాలు.. టి.లక్ష్మీ (ఎంపిసి-2599, ఏంబైసి -2791), వై. అక్షయ (ఎంపిసి-3465, ఏంబైసి -2635), వి.రాజేశ్వరి- (ఎంపిసి-4882, ఏంబైసి 2006), డి.శివాని- (ఎంపిసి-5845, ఏంబైసి-3941), ఇ. సంజన (ఎంపిసి-6179, ఏంబైసి-5129), ఏం. స్వప్న- (ఎంపిసి-6501, ఏంబైసి-4592), బి.స్వప్న- (ఎంపిసి-9024, ఏంబైసి-3569), డి. వైష్ణవి - (ఎంపిసి-12751, ఏంబైసి-9984), ఏం. తేజస్వి - (ఎంపిసి-12678, ఏంబైసి-11623), ఐ.మానస - (ఎంపిసి-18316, ఏంబైసి-16713) ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.





100శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి సొసైటీ పరిధిలో 100శాతం ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని సొసైటీ చైర్మన్ రాజాగౌడ్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసి 60 వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. త్వరలోనే రైతులకు ధాన్యం డబ్బులు ఖాతాలలో జమ చేయనున్నట్టు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు రైతుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ టౌన్-2 తోట రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో విద్యుత్ సరఫరాలో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ముబారక్ నగర్ ఉపకేంద్రం పరిదిలో ముబారక్ నగర్, సుజిత్ ఫ్యాక్టరీ, ఆర్టీసీ కాలనీ, పెద్దమ్మతల్లి టెంపుల్ ఏరియా, విజయ హై స్కూల్, శ్రీనివాస్ నగర్, వివేకానంద నగర్, కారేపల్లి విద్యుత్ ఉపకేంద్రాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నాలుగవ శనివారం నెలవారీ మరమత్తులో భాగంగా పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



లభ్యమైన మృతదేహం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్ర శివారులోని పాటి హనుమాన్ దేవాలయం సమీపంలో గల వ్యవసాయ భూమిలో ఉన్న బావిలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి వయస్సు సుమారు 40 సంవత్సరాల వరకు ఉంటుందని ఆయన చెప్పారు. మృతుడిని ఎవరైనా గుర్తుపట్టిన, మృతిచెందిన వ్యక్తి అడ్రస్ తెలిసినచో కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 8712659868, 8712659770 లకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

31న హరిదా రచయితల సంఘం మహాసభ

- సరస్వతిరాజ్ హరిదా పురస్కారాలు
- తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారం ప్రదానం
- హరిదా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఘనపురం దేవేందర్



మాట్లాడుతున్న ఘనపురం దేవేందర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 31న హరిదా రచయితల సంఘం మహాసభ, సరస్వతిరాజ్ హరిదా పురస్కారాలు 2023 ఉంటాయని గజల్ రచయిత వి నరసింహారెడ్డికి సరస్వతి రాజ్ తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారం ప్రదానం జరుగుతుందని హరిదా రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఘనపురం దేవేందర్ తెలిపారు. కేంద్రంలోని హెూటల్ లహరి ఇంటర్నేషనల్లో రవ్వా శ్రీహరి-గుమ్మన్న బాల శ్రీనివాసమూర్తి స్మారక వేదికన నిర్వహించనున్న హరిదా రచయితల సంఘం మహాసభ సందర్భంగా సాహిత్య పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. శుక్రవారం నగరంలోని కేరళ డిగ్రీ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో డాక్టర్ సామల సదాశివ, ఆచార్య ఎన్.గోపి, డాక్టర్ నందిని సిధారెడ్డి, డాక్టర్ నాళేశ్వరం శంకరం అందుకున్న రాష్ట్ర స్థాయిలో ప్రదానం చేసే " సరస్వతి రాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారం" ప్రముఖ గజల్, గీత, ఆధ్యాత్మిక కీర్తనల రచయిత వి.నరసింహ రెడ్డికి ప్రదానం చేస్తున్నట్లు ఆయనకు "ఇందూరు అన్నమయ్య " బిరుదును అందజేస్తున్నట్లు వారు వివరించారు. ఘనపురం దేవేందర్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు, భారత్ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, ఆత్మీయ అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. పంచరెడ్డి లక్ష్మణ్ తెలంగాణ భాషలో కవిత్వం, పొద్దుటూరి మాధవీలత వచన కవిత్వం, డాక్టర్ వి. త్రివేణి సాహిత్య విమర్శ, మేక రామస్వామి సాహిత్య సేవ, నరాల సుధాకర్ వచన కవిత్వం, దారం గంగాధర్ కథా సాహిత్యం, తొగర్ల సురేష్ పోలీస్ కవిలకు సరస్వతి రాజ్ హరిదా సాహిత్య పురస్కారాలు ప్రదానం చేస్తున్నామన్నారు. "సామరస్య జీవనంలో సాహితీవేత్తల కర్తవ్యం" అనే అంశంపై 'కవిసమ్మేళనం' నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కవిసమ్మేళనంలో జిల్లా సాహిత్యవేత్తలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చే సాహిత్యవేత్తలు కవితా పఠనం చేస్తారని వారు వివరించారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసర్ల నరేశ్ , గంట్యాల ప్రసాద్ తిరుమల శ్రీనివాస్ ఆర్య , మద్దుకూరి సాయిబాబు, నరాల సుధాకర్, గుత్ప ప్రసాద్, గంగాధర్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య ఆదర్శ గురుకుల కళాశాలలో అడ్మిషన్ల కోసం 29న కౌన్సెలింగ్

నవతెలంగాణ-గాంధారి

2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియానికి గానూ ఏకలవ్య ఆదర్శ గురుకుల కళాశాల గాంధారి, ఇందల్వాయి ఈఎంఆర్ఎస్ కళాశాలలో మిగిలిన సీట్లకు అడ్మిషన్ కోసం బాల బాలికలకు 29న ఉదయం10 గంటలకు ఈఎంఆర్ఎస్ గాంధారిలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గాంధారి ఏకలవ్య ఆదర్శ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ అమర్‌సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలలో అడ్మిషన్ పొందేందుకు గిరిజన విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో పాసైన విద్యార్థులు మాత్రమే కౌన్సెలింగ్‌కు రావాలని సూచించారు. పదవ తరగతిలో వచ్చిన జీపీఏ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని వివరించారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- ఎంపీపీ బుద్దె సావిత్రి



మాట్లాడుతున్న ఎంపీపీ బుద్దె సావిత్రి

నవతెలంగాణ-బోధన్

జూన్ రెండవ తేదీ నుంచి 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను బోధన్ మండలంలో ప్రతిశాఖ అధికారులు ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ ఆదేశాల మేరకు జూన్ 2నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఆయా శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించేలా సమాయత్తం కావాలని సూచించారు. ప్రజాప్రతినిధులు అధికారుల సమన్వయంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆమె కోరారు. 9ఏండ్ల కాలంలో అన్ని రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో బోధన్ రూరల్ ఎస్ఐ లోకం సందీప్, ఎంపీడీఓ టీ.వర్ధన్న, వ్యవసాయ, విద్యుత్తు, రెవిన్యూ, వైద్యశాఖ, పీటర్ ఏఈ సాయిలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బోధన్ ఎమ్మెల్యే షకీల్‌ను కలిసిన కుర్నాపల్లి ప్రజాప్రతినిధులు



ఎమ్మెల్యేతో కుర్నాపల్లి ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని కుర్నాపల్లి సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్‌గౌడ్, స్థానిక ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం ఎడపల్లి మండలాధ్యక్షులు వెంకయ్యగారి రామ్‌రెడ్డిలు శుక్రవారం బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమేర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుర్నపల్లి గ్రామంలో రెండు పడకల గదుల నిర్మాణ పనులు పూర్తయ్యాయని, అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి రెండు పడకల గదులను అందజేయాలని, అలాగే ఖాళీ ఇంటి స్థలం కలిగి ఉన్న వారిని గుర్తించి వారికి ఇండ్లు కట్టుకోవడానికి కనీసం రూ.3లక్షలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించాలని, కుర్నాపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు సీడీపీ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే షకీల్ అమీర్ సానుకూలంగా స్పందించి తప్పకుండా నిధులు మంజూరు చేయడంతో పాటు కుర్నాపల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీఇచ్చినట్లు కుర్నాపల్లి సర్పంచ్ దుబ్బాక సావిత్రిరవీందర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం ఎడపల్లి మండల అధ్యక్షులు వెంకయ్య రామ్ రెడ్డి తెలిపారు.

ఎంసెట్‌లో సత్తా చాటిన అన్నదమ్ముల కొడుకులు

నవతెలంగాణ-ఆర్మూర్




ఎంసెట్‌లో సత్తాచాటిన విద్యార్థులు

వారిద్దరి కుటుంబాలు మధ్యతరగతివి అయినా ఎంసెట్లో సత్తా చాటారు అన్నదమ్ములు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లికి చెందిన భూమేని రవి, మాధవిల కుమారుడు పవన్ ఎంసెట్లో 1204 సైన్స్‌లో ర్యాంకు సాధించారు. ఒకటి నుండి పదవ తరగతి వరకు ఆర్మూర్లో చదివి ఇంటర్మీడియట్ హైదరాబాదులో బిపిసిలో 973 మార్కులు సాధించాడు. నీట్‌లో మంచిర్యాంకు సాధించి ఎంబిబిఎస్ చేయాలనుకుంటున్నాడు. విద్యార్థి తండ్రి చిరు వ్యాపారి కాగా తల్లి గృహిణి. మామిడిపల్లికి చెందిన భూమేని రాజేందర్, లావణ్యల కుమారుడు హర్షిత్ ఎంసెట్లో 17,558 ర్యాంకు సాధించారు. యూకేజీ ఫస్ట్ క్లాస్ స్కాలర్ మోడల్ స్కూల్. రెండు నుండి 5వ తరగతి వరకు సెంట్ ఆన్స్ స్కూల్, ఆరు నుండి పదవ తరగతి వరకు మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ పట్టణంలోని క్షత్రియ జూనియర్ కళాశాలలో చదివాడు. ఇంటర్‌లో 952 మార్కులు సాధించాడు. ఈయన తండ్రి చిరు వ్యాపారి కాగా తల్లి గృహిణి. ఈ విద్యార్థుల తండ్రులు పెద్దనాన్న, చిన్న నాన్న కొడుకులు కావడం కొసమెరుపు.

స్నేహ సొసైటీకి టెలివిజన్ అందజేత



టెలివిజన్ అందజేస్తున్న నోముల రామచంద్రరెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నోముల రామచంద్ర రెడ్డి నిజామాబాద్‌నగరంలోని మారుతి నగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారికి అంధుల ప్రత్యేక పాఠశాల, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలకు టెలివిజన్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధ, మానసిక వికలాంగులకు సేవలందిస్తున్న స్నేహ సొసైటీని అభినందించారు దివ్యాంగుల సంక్షేమం కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు నోముల అంజలి కార్యదర్శి వాసు గౌడ్ స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

పనులు చేస్తున్న డబ్బులు రావడం లేదు..

- మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డికి ఫిర్యాదు చేసిన ఉపాధి కూలీలు



భూపతిరెడ్డికి తమ సమస్యలను వివరిస్తున్న కూలీలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉపాధి కూలీలకు తొమ్మిది వారాలుగా చేసిన డబ్బులు రావడంలేదని వివిధ రకాల ఇబ్బందులను మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జీ డాక్టర్ భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో ఉపాధి కూలీల స్థితిగతులు తెలుసుకోవడానికి వారిని కలిశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు తొమ్మిది వారాలుగా తాము ఎండను సైతం లేక్ చేయకుండా పనులు చేసిన డబ్బులు రావడంలేదని, ఇతర ఇబ్బందులను మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన డాక్టర్ భూపతి రెడ్డి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఉపాధి హామీ కూలీలు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తెచ్చారు. అధికారులు సానుకూలంగా స్పందించి వారంలోగా ఉపాధి కూలీల డబ్బులు సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెత్కురి నవీన్ గౌడ్ అమ్మ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయించే విధంగా చూడాలని ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట టీపీసీసీ డెలిగేట్ మోత్కూరి శేఖర్ గౌడ్ ,డిసిసి సెక్రెటరీ వెల్మ భాస్కర్ రెడ్డి,అంబర్ సింగ్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, కుమ్మరి గంగాధర్, ఒడ్డె రాజన్న తోట ప్రకాష్, రాజన్న ,వసంతరావు, కర్స మోహన్, లారీ గంగన్న, రాయసింగ్, తోట రాజన్న సాయందర్, నారాయణ ,వెంగల్, బాబురావు, శ్రీనివాస్, గబ్బర్ సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డ్రైవర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జవాన్‌పై చర్యలు తీసుకోవాలి

- డీఆర్‌సీలో వాహనాలను నిలిపివేసి ఆందోళన



ఆందోళన చేస్తున్న పలువురు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డ్రైవర్లను బూతు మాటలు తిడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జవాన్‌పై చర్య తీసుకోవాలని గత వారం రోజులుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోవడంతో శుక్రవారం డ్రైవర్లు డిఆర్సిలో వాహనాలను నిలిపివేసి ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. మున్సిపల్ జవాన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జ్ చిత్రా మిశ్రా స్పందించి రాతపూర్వక హామీ ఇవ్వడంతో డ్రైవర్లు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు భూపతి, కార్యదర్శి ఎక్ నాథ్, కోశాధికారి లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు చంద్ర సింహ,మారుతి,తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌లో తలసేమియా పిల్లలకు అన్నదానం



అన్నదానం చేస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రెడ్‌క్రాస్‌లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు లయన్స్ సహారా నిజామాబాద్ వారి చేయూతతో శుక్రవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. లయన్స్ సహారా నిజామాబాద్ అధ్యక్షులు సూర్య భగవాన్ మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఉచితంగా కల్పిస్తున్న సేవలకు రెడ్ క్రాస్ సొసైటీ ని అభినందిస్తూ తాము కూడా సేవలో భాగస్వామ్యం కావాలనే ఈ రోజు తలసేమియా పిల్లలకు వారి తల్లితండ్రులకు ఒక్క పూట భోజన సదుపాయం కల్పించామన్నారు. తదుపరి రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ బుస్స ఆంజనేయులు మాట్లాడుతూ.. లయన్స్ సహారా ప్రతినిధులు చేపట్టిన ఈ కార్యమానికి అభినందిస్తూ మున్ముందు కూడా ఇదే విదంగా రెడ్ క్రాస్ సేవల్లో పాలుపంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో డా.రాజేంద్ర ప్రసాద్ , డా. శ్యామ్ సుందర్ మరియు ప్రతినిధులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-నవీపేట్

గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిపి కార్యదర్శి రవీందర్ నాయక్‌కు జిపి కార్మికులు శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం జూన్ 25 నుండి సమ్మె ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడుతూ జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయడంతో పాటు పండగ సెలవులు, జాతీయచ అంతర్జాతీయ సెలవులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేకల ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బద్యం పోశెట్టి, దేవకి, భోజన్న, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులను తక్షణమే తొలగించాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న కాలనీవాసులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయని వాటిని తక్షణమే తొలగించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాకాసిపేట్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సీఐ రూప్ సింగ్‌కు కాలనీవాసులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాకాసిపేట్ గ్రామాభివృద్ధి కమిటీ నాయకులు మాట్లాడుతూ.. రాకాసిపేట్ ఏరియాలోని కర్ణం కుంట సమీపంలో గల పోచమ్మ ఆలయంలోని దేవత విగ్రహాలను రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లి సమీపంలోని చెరువులో విసిరేశారని, దీనికి ప్రధాన కారణం కాలనీలోని బెల్ట్ షాపులలో మద్యం సేవిస్తున్న మందుబాబుల పనే అయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. బెల్టుషాపుల మూలంగా అపరిచిత వ్యక్తులు కాలనీలో తిరుగుతూ కాలనీవాసులకు ఇబ్బందులు కలుగిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా మందుబాబులు దొంగతనాలకు పాల్పడుతున్నారని వాపోయారు. కావున బెల్ట్‌షాపులను తొలగిస్తే మందుబాబులతో ఇబ్బందులు ఉండవని అన్నారు. తక్షణమే బెల్ట్ షాపులను తొలగించాలని, లేనియెడల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు తోకల సాయరెడ్డి, పి.గంగాధర్‌గౌడ్, ఏశాల రవి, జీవన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కోనేరులో ఈతకొట్టినా పూజారులు ఎందుకు చూస్తూ ఉండిపోయారు?

నవతెలంగా- నిజామాబాద్‌సిటీ

నీలకంఠేశ్వర ఆలయ ఈట కోనేరులో ఈతకొట్టిన అక్కడే ఉన్న పూజారులు ఎందుకు చూస్తూ ఉండిపోయారని నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యదాగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నగరంలోని ప్రసిద్ధి చెందిన నీలకంఠేశ్వర ఆలయం లోపల ఉన్న ఉత్సవ విగ్రహాలు స్నానాదులు చేయిస్తున్న సమయంలో ఆలయ ఈవో స్విమింగ్ పూల్‌లా భావించి ఈత కొట్టి కోనేటిని అపవిత్రం చేశారన్నారు. ఇటువంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడుదాం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

ప్రజా సమస్యలపై పోరాడుదామని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార తదితరులు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మద్నూర్ మండల ఇంచార్జ్ ఆకుల భారత్, జిల్లా జనరల్ సెక్రెటరీ రాముసేట్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ పంతులు, మండలాధ్యక్షులు బి.హనుమాన్లు, మండల జనరల్ సెక్రెటరీ చట్లవార్ హన్మండ్లు, కొండా వీరేశం, రాము రుసేగావు, దిలీప్ పటేల్, విట్టల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరప్ప ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త కురుమ కులస్తులు ఇంటి దైవం బీరప్ప పండుగ సందర్భంగా మారుతి నగం లోని ఆలయం లో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోపరి సుగుణ లక్ష్మణ్,గోపరి మురళి తదితరులు పాల్గొన్నారు

మైనారిటీ కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన నాయకుడు

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించబడ్డ జిల్లా వాసి తారీఖ్ అన్సారీని శుక్రవారం సాలుర గ్రామ బీఆర్ఎస్ కార్యదర్శి షేక్ మౌలానా మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.